REGD. NO A. 40 విడిప్రతి 0-2-0 7-10-55 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 27 ; మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ; సంచిక 40

## మంత్రిగా ఓబులరెడ్డి నియామకం ఖాయమట

## తొమ్మిదవమంత్రిగా తెలగ ప్రతినిధి వుండగలడని వూహ

### చల్లపల్లిరాజాకు మంత్రిత్వం సంపాదించుటకుగూడా కృషి వున్నదట

**ఆంధ్ర భావతరంగాలు**

మంత్రివర్గవిస్తరణ ఖాయమని, కీర్తిశేషుడు నిరుకొండ రామారావు గారి స్థానంలో శ్రీ కందుల ఓబులరెడ్డిగారి నియామకం తథ్యమని, ఓబులు రెడ్డిగారుగాక మరొకరుగాని యిద్దరుగాని మంత్రివర్గంలోకి తీసుకొబడవచ్చునని, కాని మంత్రివర్గసంఖ్య తొమ్మిదితో పరిమితం చేయడమా లేక పదికి పెంచడమా అనేది ప్రశ్నగావున్నదని విశ్వసనీయమైన రాజకీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇటీవల కమ్యూనిస్టుల దినపత్రిక 'విశాలాంధ్ర' మంత్రివర్గ విస్తరణసంబంధించి సంచలనం కల్గించేవార్త ఒకటి ప్రకటించింది. ఓబులరెడ్డిగారిని మంత్రివర్గంలోకి చేర్చుకొంటే తాను రాజీనామా చేయగలనని లచ్చన్నగారు ముఖ్యమంత్రిగారికి వ్రాశారని, లచ్చన్న చెప్పినమనిషికి ఎవరికైనా మంత్రిత్వం యివ్వడం సంజీవరెడ్డిగారు అంగీకరించడం లేదని ఆవార్తలోవున్నది. కాని మేము రాజకీయవర్గాలలో విచారించగా లచ్చన్నగారు అలాంటివుత్తరం ఏమీ వ్రాయలేదని, కాని ఓబులరెడ్డిగారిని చేర్చుకోకుండడం శుడు ఢేబర్, పండిట్జీ, లాల్‌బహదూర్ శాస్త్రి మున్నగు పెద్దలను కలసుకొని మంత్రివర్గంలో ఓబులరెడ్డిగారిని చేర్చుకునే విషయం సంప్రతింపులు సాగించినట్లు తెలుస్తున్నది. రంగాగారుగూడా రష్యానుండి తిరిగివచ్చిన అనంతరం, ఆంధ్ర ముఖ్యమంత్రితో, అగ్రనాయకులతోగూడా యీ విషయమై మాట్లాడారు. హైకమాండు ఓబులరెడ్డిగారిని చేర్చుకోడానికి సుముఖంగానే వున్నట్లు తెలుస్తున్నది. పెరంబూరు కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి మద్రాసు వచ్చిన సందర్భంలో లచ్చన్న గారు శ్రీ శాస్త్రి ప్రభృతులతో గూడా తెలుస్తున్నది. తను తెగను సంబంధించి అందరూగాకలసి ఒక్కరినిసూచిస్తే, ఆవ్యక్తిని మంత్రివర్గంలోకి తీసుకుంటానని ముఖ్యమంత్రి గారు యిదివరలో చెప్పాడని, కాని వారు ఒకనిర్ణయానికి రాలేకపోయారని, పెద్దమంది మంత్రిత్వానికి ఆశించడమే దీనికి కారణమని ఆమధ్య వినిపిస్తుండినది. ఈనాటిపరిస్థితిగూడా అదేనంటారు. అయితే గోపాలరెడ్డిగారు మాత్రం శ్రీమతి అమ్మన్నరాజాగారిని యీస్థానానికి తీసుకోవచ్చునని రాజకీయ వర్గాలు అంటున్నవి. తెలగ కావడమేగాకుండా, మహిళా ప్రాతినిధ్యంగూడా కలసివస్తుందిగదా యీమెను తీసుకుంటే! బహుశా అమ్మన్నరాజాగారే తొమ్మిదవ మంత్రిగా వుండవచ్చునని రాజకీయజ్ఞులు వూహిస్తున్నారు.

పదవ మంత్రిత్వం విషయం తేలవలసిన ప్రశ్నగా వున్నట్లున్నది. హైకమాండుకు మాత్రం ఎలాంటి ఆక్షేపణ లేదట. ముఖ్యమంత్రిగారికిగూడా ఆక్షేపణ లేకపోవచ్చుగాని, ఆ పదవ స్థానానికివచ్చే పోటీలే తలనొప్పి కల్గించే విషయం. అందువల్లనే పదవ స్థానాన్ని భర్తీ చేయడమా లేదా అనేది మీమాంసగావున్నది.

—తరవ 12వ పేజీలో

**ఇలాంటి హంతకులా మన శాసన నిర్మాతలు?**

హైదరాబాదు శాసనసభలో ప్రభుత్వ వ్యతిరేకసభ్యులొకరిలా అన్నారు:

"...రజాకార్ల పరిపాలనలో నేను 22 మందిని కాల్చి చంపాను. ముఖ్యమంత్రి నా ఘనకార్యాల ప్రస్తావన తెచ్చారు గనుక యీరహస్యం చెబుతున్నాను. ఇంకా ఎక్కువమంది దుండగీండ్లను చంపలేక పోయినందుకు విచారపడుతున్నాను..."

ఇలాంటిహంతకులా మనకు శాసన నిర్మాతలు కావలసింది?

## పార్టీలో, మంత్రివర్గంలో పొడసూపిన అనైక్యత

ఆయనకు తీవ్ర అసంతృప్తిని, ఆందోళనను కల్గిస్తున్న విషయమని, బహుశా మాటల సందర్భంలో ఓబులరెడ్డిగారిని చేర్చుకోదలుస్తే తాను రాజీనామా యివ్వవలసివస్తుందనేమాట వుపయోగించివుండవచ్చునని తెలుస్తున్నది. ఈ వార్త యిప్పుడేమీ కొత్తకాదు. 23–9–55 సంచికలో మేము యీ విషయం ప్రస్తావించాంగూడా. "ఓబులరెడ్డిగారిని చేర్చుకొంటే లచ్చన్నగారు రాజీనామాయిస్తారనే వదంతులుగూడా వ్యాపించాయి. లచ్చన్న యింత తొందరపడతారని మేమనుకోము. బహుశా ఓబులరెడ్డిగారిని చేర్చుకోలేదనే ఆవేదనకొద్దీ లచ్చన్నగారు యీమాట ఎక్కడైనా వాడివుంటారేమో?"– యిది మేము యిదివరలో ప్రకటించినవార్త.

మొన్న లచ్చన్నగారు ద్వితీయ ప్రణాళికా చర్చలకు ఢిల్లీకి వెళ్లినప్పుడు కాంగ్రెసు అధ్య తీవ్రగాసంప్రతించినట్లుగూడా వినిపిస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారికి గూడా ఓబులరెడ్డిగారిని తీసుకోడానికి ఎలాంటి ఆక్షేపణలేదని, ఆవిషయం వారు చెప్పనుగూడా చెప్పారని, బహుశా అక్టోబరు మధ్యలోనే మంత్రివర్గ విస్తరణ జరుగవచ్చునని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కాని ముఖ్యమంత్రిగారిని ఎదుర్కొంటున్న చిక్కుప్రశ్నల్లా మంత్రివర్గ సంఖ్య తొమ్మిదితో సరిపుచ్చడమా లేక పదివరకు పెంచడమా అనేదిగా వున్నట్లు రాజకీయ వర్గాలు అంటున్నవి. తొమ్మిదివరకు పెంచేట్లయితే ఓబులరెడ్డిగారుగాక, తెలగలనుండి ఒకరు తీసుకోబడగలరని, వారిలో ఎవరనేది గూడా ఒక వివాదకర విషయంగా వున్నదని

సాహసమైన పని!

ఇదివరకెన్నడూ జరుగలేదు

★ ★ ★ ★

ధర్మవరం — బెంగుళూరు సిల్కు చీరెలు
మైసూరుక్రేప్ - ఫ్రెంచి షిఫాన్ జార్జెటు -
లక్నో యంబ్రాయిడరీ జార్జెటు -
బెనారస్ టిష్యూ చీరెలు —
వందలుకాదు - సాహసించి కొన్ని వేలుతెచ్చారు

అన్ని కొత్తరకాలే! ముందు వచ్చినవారు
అందులో మంచిరకాలు వేరుకోండి—

★ ★ ★ ★

రాయపరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఆదివారంనాడు మా బ్రాంచియగు "శంకర్ సిల్కుహౌస్" తెరచియుండును.

## ప్రయోగాలు ప్రశ్నలు

క్రిటిక్

హక్కు వుండకూడదన్నట్లు ప్రవర్తిస్తారు. మాటలను – చేతలను – వీనికి వేదాంతిక భాషలో – ఆలోచన, ఆచరణ లేక వ్యూహం, వాస్తవము అని అంటుంటారు. ఇట్టి విషయంలోగా ఇతరులు అడగటం మనిషి సహించరు. ఏమండీ! మీ ఆశయానికి, ఆచరణకు సామ్యం కనపడదే అని ఎవరయినా అన్నారా – ఇక అరుస్తుంది వుపన్యాసకుని గొంతుక, రణగొణ ధ్వనితో. అడిగినదానికి మినహా అతడన్నిటికి సమాధానం చెప్పను ప్రయత్నిస్తాడు. తుదకు అడిగిన మనిషిపై ఏదో ఆరోపణచేసి. అట్టిప్రశ్న అడగడానికి కారణం – అతడికి ఏదో శత్రువులతో సంబంధం వుండని, లేక బూర్జువా తత్వమని ఆనేసి. యీ విప్లవకారుడు అసలు విషయాన్ని జయప్రదంగా తప్పించుకొంటాడు.

ఇదే బలహీనతకు సంబంధించినదే మరొక కథవుంది. అదే సిద్ధాంతిక వివరణ. ఎందుకు క్యావయ్యా కొంకాయచెట్టు అని ఎవరైనా ప్రశ్నిస్తే – అశ్వే – దూడగడ్డి కొరకు తుందేమోనని చూచిరాను ఎక్కానంటాడు వొంగి. కాబట్టే పిచ్చివాడికికూడా ఒక పద్ధతి వుంటుందన్నారు మన పెద్దలు అదే Method in madness) అల్లాగే రాజకీయ నాయకులు తమను తమ చర్యలను పూర్తిగా పవిత్ర సిద్ధాంతముల అడ్డం వేసుకొని రాణించ ప్రయత్నిస్తుంటారు. ఇట్టి వీరి కార్యక్రమం లో, మామూలు ప్రజల పరిస్థితి – వారి ఆశీర్వాదం గీటురాయి కాదు. ప్రజల పేరుతో ప్రారంభమైన యీ పవిత్ర ప్రజాసేవ తుదకు యీ గుంటచిక్కుల్లో దూరి ప్రజల తక్షణ రక్షణకే ఆటంకమై నిలుస్తుంటుంది.

## కమ్యూనిజం, క్యాపిటలిజం ఒకదాని సరసన ఒకటి కాపురం చేయువచ్చు!....

## కార్మికులపై తమపెత్తనం సాగదు కావున ఇండియాలో కార్మికులకు యజమానులతో సమాన ప్రతిపత్తి కలిగిస్తామంటే– 'క్యాపిటలిజం సంస్కరణలతో మారదు' అంటారు!

## కార్మికుల నేటిస్థితికన్నా మేలుకలుగజేసే ఏమార్పునైనా వ్యతిరేకించడం సంకుచితము, రాజకీయ స్వార్థముగాక మరేమౌతుంది?....

స్త్రత్వమును మరుగు పరచలేక పోయ్యారు. అవునుమరి! సంవత్సరాల పర్యంతం పార్టీ అధికారమే ప్రజల అధికారమని తలకెక్కించు కొని, తుదకు కార్మికులంటే తామే నసే తత్వంతో తయారయిపోయిన వక్రమార్క్సిస్టులకు కార్మికులకు ప్రాతినిధ్యం రావడం ఇష్టముంటుందా? కార్మికుల పేరుతో – కార్మికుల వునికొల్పి రష్యా విప్లవంలో లక్షలాది దౌర్భాగ్య మానవులు దహనమయిపోయిన తర్వాత, వారి శవాలపై లేచిన సోవియట్ రాజ్యంలో తుదకు కార్మికులు పరిశ్రమలో ఇంతకన్నా ప్రజాస్వామ్యం ఎక్కడుండండీ! అని ప్రచారం. ఇట్లాంటి ప్రజాస్వామ్యమునే సరిగ్గా దిగుమతిచేయును ఏజన్సీగా పనిచేస్తున్న మన కామ్రేడ్లు విషయంలో పొరపాటు కయినా ఎట్టి సందేహాలు వుంచుకొన నక్కర్లేదని వారి నిత్య వర్తలకులలోదు – మొన్న ఢిల్లీ చర్చలు మరింత రుజువుపరచాయి. డాంగే – గోపాలన్‌ల సంయుక్త ప్రకటనలో "డైరక్టర్ల బోర్డుకు కార్మిక డైరక్టర్లనుకూడా ఎన్నుకొనడాన్ని మేము అంగీకరించము. ఇట్లాంటి కల్పితము వలన పెట్టుబడిదారీ విధానము పోక

# ఏవో సిద్ధాంతాల పేరుతో ఎండుడొక్కలపై పెత్తనం పదిలపరచుకోవాలనే రాజకీయ వక్రస్వభావం ఎప్పుడంతమౌతుందో!

భారతప్రభుత్వం సాగించనున్న బహుళ సంస్కరణలలో కార్మికులనుమరచిపోగలరా? నేటి ఆధునికయుగంలో ఏ రాజకీయవాది వుపన్యాసంచేసినా – తాను కార్మిక క్షేమం కొరకే నిజానికి బ్రతికివుంటున్నానని అనేకంతటి వింతానింపతంగా చెప్పేస్తుంటారు. కొన్ని పార్టీలు కార్మికులను అసలు సొత్తుకే తీసుకొన్నట్లు ప్రచారం చేస్తుంటాయి. కార్మిక జనాభాకు విముక్తిచేకూర్చడం తమకుమినహా మరెవరికీ వారిపత్యం లేదని, కార్మికవర్గ నియంతృత్వమే తమఆశయమని పల్లించుతుంటాయి. ఎవరు ఎవరినిగురించి ఏదిమాట్లాడుకొన్ననైనా యీ ప్రపంచంలో హక్కువుంది. వాక్‌స్వాతంత్ర్యం కనీసం మనదేశంలో చాలావిరివిగా ఇచ్చారు. కావున ఆవిషయమై అభిప్రాయ వైరుధ్యం అక్కర్లేదు.

కాని వీరుచెప్పేమాటలకు, చేసేచేతలకు సామ్యం వెతికితేమాత్రం తేడాలొస్తుంది. మానవునిలో దాగి మాటువేసుకకూర్చునివున్న బలహీనతల్లో ఇదిఒకటిగాబోలు. అతడు చేయవచ్చు – చెప్పవచ్చు – కాని అది మంచో – చెడ్డో మాట్లాడడానికి ఇతరులకు



క్రొత్తగా చైనాలో ఇండియా రాయబారిగా నియమింపబడిన శ్రీ ఆర్. కె. నెహ్రూ

ఈ విషయం గతవారం ఢిల్లీలో జరిగిన లేబర్ పేనల్ చర్చల్లో మహాబాగా బయటపడింది. ఇదే సందర్భంలో మరొక ప్రాముఖ్యమైన సంగతొకటి తొంగిచూచింది. అదే పెట్టుబడిదారీ విధానమును ఎల్లామార్చటం అనే విషయం. కేంద్రప్రభుత్వం చేయ తలపెట్టిన సంస్కరణలలో – పెట్టుబడిదార్లు– కార్మికుల సంబంధముల మార్పు ఒకటి. యీ విషయంలో కార్మిక ప్రతినిధులమని ప్రకటించుకొని (తమకుతామనుకొండి) పనిచేస్తున్న అన్ని పక్షాలను ప్రభుత్వం ఆహ్వానించి వారి అభిప్రాయముల అడిగారు. ఇండియాలో వున్న నాలుగురకాల కార్మిక సంఘాలూ వాటి ప్రతినిధులనంపి ఆ చర్చలలో పాల్గొన్నాయి. జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు (కాంగ్రెసు అనుబంధం), హింద్ మజ్దూర్ సభ (సోషలిస్టు), ట్రేడుయూనియన్ కాంగ్రెసు (కమ్యూనిస్టు), ఐక్య ట్రేడుయూనియన్ కాంగ్రెసు (ఇతర అతివాదులది) పాల్గొన్నాయి. చర్చల వివరాలు ఇంకా అధికారయుతంగా ప్రకటితం కాలేదు. అయినా యీ సమస్య సందర్భంలో అతివాదులమని చెప్పుకొనేవారి అభిప్రాయాలెల్లా వున్నాయో ఢిల్లీ పత్రికలు స్పష్టంగా ప్రకటించాయి.

సోషలిస్టులకు, కమ్యూనిస్టులకు కార్మిక సమస్యల యెడల ఎట్టి అభిప్రాయాలున్నవో యీ సందర్భంలో విదితమయింది. "ఫ్యాక్టరీ డైరక్టర్లబోర్డుల్లో కార్మికులకు ప్రాతినిధ్యం ఇస్తే ఎల్లావుంటుంది." అనే విషయం చర్చకొచ్చినప్పుడు కమ్యూనిస్టునాయకులు డాంగే, గోపాలన్‌లు పాపం తమ నియంతృత్వ మన భాగస్వాములుగా వుండకూడదని చట్టం చేసినా ఒకరకం. అదిగాకుండా ప్రభుత్వం నియమించిన ప్రభుత్వ వుద్యోగులే పరిశ్రమలకు డైరక్టర్లని ప్రకటించారు. ట్రేడుయూనియన్లు వుత్పత్తిని అధికంచేయను మాత్రమే పని చెయ్యాలిగాని, బోనసు, పనిగంటలు, కూలీ నిర్ణయం, లాభాల పంపకంలాంటి పెత్తనం ప్రభుత్వానికి సొత్తుహక్కు. దీనిని కార్మికవర్గ నియంతృత్వమని లోకం అనుకోవాలి. పార్టీ అంటేనే ప్రజలు – పార్టీ అధికారంలోవుంది కావున ప్రజలు పెత్తనంలో వున్నట్లేగదా– లిజంగా మారుతుందని మేము అంగీకరించము. అంతేగాకుండా నేటి ఆర్థిక, సాంఘిక సమాజ తీరులోనున్న ఆ నర్థకాలం ఇట్టి మార్పులవలన అంతర్థానమై ప్రజలు బాగుపడతారని మేము అంగీకరించము" అని సెలవిచ్చి "ఇట్టిచర్యలు మంచివారయిన కార్మికుల చెడగొట్టి, వారిని తప్పుడు పద్ధతులకు ప్రోత్సహించి – పెట్టుబడిదారీ విధానంలో ప్రజాస్వామ్యం వుండని, సాంఘిక, సమష్టి పరిపాలన సాధ్యమవుతుందనే భ్రమలకు

—తరువాత 10 వ పేజీలో




కామినియా నూనె

[ రిజిష్టర్డు ]

చాలకాలంగా మీకు ప్రియమయినది

వెంట్రుకలు రాలుటను ఆపి బాగుగ పెంచును.
వెంట్రుకల మొదళ్ల మీద పనిజేసి వానిని ఆరోగ్యవంతముగా – నల్లగా ఉంచును.
మెదడుకు చల్లగా నుండి సేదదీర్చును.

* * *

రెండు అణాల పోస్టు స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.

ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,
285, Jumma Masjid - P. O. Box 2082, BOMBAY-2
Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies,
P. B. No. 109, VIJAYAWADA-1.

